रजिस्ट्री सं डी--२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి--221

मूल्य रु 5.00 पैसे
[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं २ | नई दिल्ली | बुधवार | ५ दिसम्बार, २००७/११ कार्तिक | खण्ड १४ |
| No. 2 | New Delhi | Wednesday | 5 December, 2007/11 Kartika | Vol. 14 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | బుధవారము | 5 డిశంబర్, 2007/11 కార్తీక | సంపుటము14 |

## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 5th December, 2007/11 Kartika, 1929 Sarvajith

The Translations in Telugu of the following namely:-

(1) The Employment Exchanges (Compulsory Notification of Vacancies) Act, 1959 (Act No. 31 of 1959); (2) The Prevention of Seditious Meetings Act, 1911 (Act No. 10 of 1911); (3) The Mussalman Wakf Act, 1923 (Act No. 42 of 1923); (4) The Departmental Inquiries (Enforcement of Attendance of Witnesses and Production of Documents) Act, 1972 (Act No. 18 of 1972); (5) The Authoritative Texts (Central Laws) Act, 1973 (Act No. 50 of 1973); (6) The Government Management of Private Estates Act, 1892 (Act No. 10 of 1892); and (7) The Drugs (Control) Act, 1950 (Act No. 26 of 1950) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ
## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా:-

(1) ఉపాధికల్పనా కేంద్రముల (ఖాళీల తప్పనిసరి అధిసూచన) చట్టము, 1959 (1959 లోని 31వ చట్టము); (2) దేశద్రోహ సభల నివారణ చట్టము, 1911 (1911 లోని 10వ చట్టము); (3) ముసల్మాను వక్ఫు చట్టము, 1923 (1923 లోని 42వ చట్టము); (4) శాఖాపరమైన పరిశీలనల (సాక్షులు హాజరగునట్లు, దస్తావేజులు దాఖలగునట్లు చేయు) చట్టము, 1972 (1972 లోని 18వ చట్టము); (5) ప్రాధికార పాఠముల (కేంద్ర శాసనములు) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము); (6) ప్రైవేటు ఎస్టేట్ల ప్రభుత్వ నిర్వహణ చట్టము, 1892 (1892 లోని 10వ చట్టము) మరియు (7) ఓషధుల (నియంత్రణ) చట్టము, 1950 (1950 లోని 26వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# ప్రైవేటు ఎస్టేట్ల ప్రభుత్వ నిర్వహణ చట్టము, 1892

## (1892 లోని 10వ చట్టము)

(25 అక్టోబరు, 1892)

ప్రభుత్వ నిర్వహణ క్రింది ప్రైవేటు ఎస్టేట్ల పర్యవేక్షణ మరియు నిర్వహణ ఖర్చును భరించుటకై స్థానిక పన్నును విధించుట కొరకు నిబంధన చేయుటకైన చట్టము.

ప్రభుత్వ నిర్వహణ క్రింది ప్రైవేటు ఎస్టేట్ల పర్యవేక్షణ మరియు నిర్వహణలో ఏదేని ప్రభుత్వ ఎస్టేటు లేక ఎస్టేట్ల సముదాయము కొరకు ప్రత్యేకముగా నియమింపబడిన సిబ్బంది కాకుండా ఇతర ప్రభుత్వ సిబ్బంది నియమింపబడినంత మేరకు, వాటన్నింటి ఖర్చును భరించుటకును, అట్టి పర్యవేక్షణ మరియు నిర్వహణకు సంబంధించి ప్రభుత్వముచే చేయబడు అన్ని ఆకస్మిక వ్యయములను భరించుటకును అట్టి ఎస్టేట్లపై స్థానిక పన్ను విధించుట సముచితమైనందున, ఇందుమూలముగా ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:—

1. (1) ఈ చట్టమును ప్రైవేటు ఎస్టేట్ల ప్రభుత్వ నిర్వహణ చట్టము, 1892 అని పేర్కొనవచ్చును. నామము మరియు విస్తరణ.

(2) 1956, నవంబరు 1కి అవ్యవహితపూర్వము బి-భాగము రాజ్యములలో చేరియుండిన రాజ్యక్షేత్రములు మినహా, ఈ చట్టము యావద్భారత దేశమునకు విస్తరించును.

2. ఈ చట్టములో విషయగతమైన లేక సందర్భగతమైన విరుద్ధమున్ననే తప్ప,— నిర్వచనములు.

(1) "స్థిరాస్తి"లో భూమి, భవనములు, వంశపారంపర్యక భత్యములు, మార్గములకు, వెలుతురుకు, రేవు (ఫెర్రీ)లకు మత్స్యక్షేత్రములకు హక్కు లేక భూమి నుండి లభించు ఏదేని ఇతర మేలు మరియు భూబద్ధమైయున్న, లేక భూబద్ధమైయున్న దానికి దేనికైనను శాశ్వతముగా బిగించబడియున్న వస్తువులు చేరియుండును, కాని కలపకై సిద్ధముగానున్న చెట్లు, పెరుగుచున్న పైర్లు లేక గడ్డి ఇందు చేరియుండవు.

(2) "మొత్తము ఆదాయము"లో అప్పుగా తీసికొనిన ధనము, అసలు అప్పు యొక్క వసూళ్లు, మరియు మూలధనముగా వర్గీకరింపబడిన స్థిరాస్తి, లేక చరాస్తి, విక్రయము వలన వచ్చిన రాబడి మినహా, వస్తు రూపేణగాని నగదు రూపేణగాని వచ్చిన అన్ని రకముల రాబడులు చేరియుండును; మరియు

(3) "ప్రభుత్వ నిర్వహణ క్రింద గల ప్రైవేటు ఎస్టేట్ల"లో

(ఎ) కోర్ట్ల ఆఫ్ వార్డ్స క్రింది ఎస్టేట్లు;

(బి) ప్రభుత్వ నిర్వహణ క్రిందగల అభిభారగ్రస్త ఎస్టేట్లు;

(సి) ప్రభుత్వ రెవిన్యూ చెల్లించనందుకు జప్తు చేయబడిన ఎస్టేట్లు;

(డి) సివిలు న్యాయస్థానముచే ప్రభుత్వ రెవెన్యూ అధికారి యొక్క సంరక్షకత్వము క్రింద ఉంచబడిన మైనర్ల ఎస్టేటుల్ల;

(ఇ) సివిలు ప్రక్రియా స్మృతి క్రింద చేయబడిన ఏదేని ఉత్తర్వును ననుసరించి కలెక్టరుచే నిర్వహింపబడుచున్న ఎస్టేటుల్ల; మరియు

(ఎఫ్) తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము క్రింద గాని ఏదేని కరారు ననుసరించి గాని ప్రభుత్వ రెవెన్యూ అధికారికి అప్పగింపబడిన లేక అతని నిర్వహణ క్రిందికి తీసికొనబడిన ఇతర అన్ని ఎస్టేటుల్ల;

చేరియుండును.

స్థానిక పన్ను విధించు అధికారము.

3. రాజ్య ప్రభుత్వమునకు-

(1) ప్రభుత్వము క్రింది అన్ని ప్రైవేటు ఎస్టేట్లపై--

(ఎ) ఏదేని ప్రత్యేక ఎస్టేటు లేక ఎస్టేట్ల సముదాయము యొక్క పర్యవేక్షణ లేక నిర్వహణ కొరకు ప్రత్యేకముగా నియమింపబడిన సిబ్బంది కాకుండా, అట్టి ఎస్టేట్ల పర్యవేక్షణ మరియు నిర్వహణలో, ప్రభుత్వ సిబ్బంది నియమింపబడినంత మేరకు వాటన్నింటి ఖర్చును; మరియు

(బి) అట్టి పర్యవేక్షణ లేక నిర్వహణ పరిణామముగా చేయబడు ఆకస్మిక వ్యయములన్నింటిని;

వీలైనంతమేరకు భరించుటకై, మొత్తము ఆదాయముపై ఐదు శాతమునకు మించకుండా సంగణన చేయబడిన స్థానిక పన్నును విధించుటకును.

(2) అట్టి స్థానిక పన్ను ఆయా సమయములందు మార్పుచేయుటకును, మరియు

(3) ఏ ప్రత్యేక సందర్భమునన్నైనను లేక సందర్భములలోనైనను అట్టి స్థానిక పన్నును న్యాయోచితముగా తగ్గించుటకును లేక మాఫీ చేయుటకును,

శాసనసమ్మతమైయుండును:

అయితే, ఏదేని ప్రత్యేక ఎస్టేటు లేక ఎస్టేట్ల సముదాయముపై ఈ చట్టము క్రింద విధింపబడవలసిన స్థానిక పన్ను మొత్తమును నిర్ధారణ చేయుటలో అట్టి ఎస్టేటు లేక ఎస్టేట్ల కొరకై (నియోగింపబడిన) ప్రత్యేక సిబ్బందిపై చేయబడు వ్యయమును రాజ్య ప్రభుత్వము, పర్యాలోచించవలెను.

ప్రత్యేక ఛార్జీలను విధించు అధికారము.

4. న్యాయ సంబంధమైన సలహా నిచ్చుటకుగాని లెక్కలను ఆడిటు చేయుటకు గాని ఏదేని ఎస్టేటు తరఫున ప్రభుత్వ అధికారిని నియమించిన సందర్భములలో, చేయబడిన సేవలు ప్రత్యేక స్వభావము గలిగినవని రాజ్య ప్రభుత్వము భావించినచో, పై కడపటి పరిచ్ఛేదము క్రింద విధింపదగు స్థానిక పన్నుతో నిమిత్తము లేకుండా, అట్టి సేవల బాబతున ఆ ఎస్టేటుపై తన వివేచనానుసారము, ప్రత్యేక ఛార్జీలకై ఆదేశించవచ్చును.

**ప్రత్యేక వ్యయమును గురించిన వ్యావృత్తి.**

5. ఏదేని ప్రత్యేక ఎస్టేటు లేక ఎస్టేట్ల విషయమున ప్రత్యేకముగా నియోగింపబడిన సిబ్బంది ఖర్చుకుగాని ప్రత్యేకముగా చేయబడిన ఎట్టి విధమైన వ్యయమునకు గాని ఈ చట్టములోనిదేదియు వర్తించదు.

**పూర్వపు స్థానిక పన్నుల విధింపును శాసనమాన్యమొనర్చుట.**

6. ఈ చట్టము ప్రారంభమగుటకు పూర్వము ఏదేని రాజ్య ప్రభుత్వముచే సాధారణ పర్యవేక్షణ లేక నిర్వహణకుగాను విధించబడిన స్థానిక పన్నులన్నియు ఈ చట్టము క్రింద విధింపబడినట్లుగా భావింపబడవలెను.

**నియమములను చేయుటకు అధికారము.**

7. రాజ్య ప్రభుత్వము, ఈ చట్టము యొక్క అమలును కొనసాగించుటకు ఆవశ్యకమైనట్టియు మరియు దానికి సుసంగతమైనట్టియు అయిన ఏవేని నియమములను చేయవచ్చును మరియు ఏవేని ఉత్తరువులను జారీచేయవచ్చును.

**న్యాయస్థానముల అధికారిత నుండి మినహాయింపు.**

8. పైన చెప్పిన పర్యవేక్షణలో ఏదేని ప్రభుత్వ సిబ్బంది నియమింపబడినయెడల, అట్టి నియామకమునకు చేయదగిన ఖర్చుకు రాజ్య ప్రభుత్వము పూర్తి నిర్ణయాధికారియై ఉండవలెను మరియు ఆ విషయమై చేయబడిన నిర్ణయము ఏ న్యాయస్థానమందు గాని అన్యథాగాని ప్రశ్నింపబడరాదు.

9. రద్దు చేయబడినది.